PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా సంపుటి : 01 సంచిక: 103 24 శుక్రవారం జూలై 2026 పేజీలు : 08 వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## సీఎం చంద్రబాబు సమక్షంలో

# కీలక ఒప్పందం

మిగతా 2లో...



అమరావతిలో పీఎన్‌బీ క్వాంటం హబ్.

అమరావతిలో క్వాంటం ఫైనాన్స్ హబ్ ఏర్పాటు చేయనున్న పీఎన్‌బీ

రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధ్య కీలక ఒప్పందం

దేశంలోనే ఇలాంటి హబ్ ఏర్పాటు చేస్తున్న తొలి బ్యాంకుగా పీఎన్‌బీ

బ్యాంకింగ్ సైబర్ భద్రత, మోసాల నివారణే ప్రధాన లక్ష్యం

డిజిటల్ అక్షరాస్యత పెంచాలని సీఎం చంద్రబాబు సూచన

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అత్యాధునిక టెక్నాలజీలకు కేంద్రంగా మార్చే దిశగా మరో కీలక అడుగు పడింది. అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ)లో "క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్" ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరింది. గురువారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఏపీ క్వాంటం మిషన్, పీఎన్‌బీ ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. దేశంలో బ్యాంకింగ్ రంగం కోసం ప్రత్యేకంగా ఒక క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన మొట్టమొదటి బ్యాంకుగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నిలవడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది



## వీలైనంత త్వరగా పోర్టల్‌లో ఉద్యోగుల నమోదు పూర్తి

### జిల్లా సహకార అభివృద్ధి, సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

,(ప్రజా సీమ);

:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (హెచ్ఆర్ఎంఎస్) అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, పోర్టల్‌లో ఉద్యోగుల నమోదు పక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. లెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో జిల్లా సహకార అభివృద్ధి, సమన్వయ కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఎండ్ ఆఫ్ డే పక్రియ పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. హెచ్ఆర్ఎంఎస్ అమలు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య కార్యక్రమమని.. దీన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగులందరి వివరాలను హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో ఆలస్యం లేకుండా నమోదు చేయించాలని ఆదేశించారు.

## కంపెనీలు ఏపీని ఎంచుకోవడానికి కారణం ఇదే:

### మంత్రుల బృందం తొలి సమావేశంలో లోకేశ్

నారా లోకేశ్ అధ్యక్షతన మంత్రుల బృందం తొలి సమావేశం

పరిశ్రమల రాకకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే కారణం అని లోకేశ్ వెల్లడివేగవంతం చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశంఎంఎస్ఎంఇలపై ప్రతా పెట్టుబడులు రానున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రూ.29.30 లక్షల కోట్ల పెట్టుబడులతో 1037 పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటయ్యేందుకు ముందుకు వచ్చాయని ఐటీ, విద్యాశాఖ మంత్రి నాంట్లాడుతూ.. ప్రతి ప్రాజెక్టును నిరంతరం ట్రాక్ చేస్తూ, అవి త్వరితగతిన కార్యరూపం దాల్చేలా (గ్రౌండింగ్) చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "పారిశ్రామిక సంస్థలు ఏపీని ఎంచుకోవడానికి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రధాన కారణం. దీనిని ప్రతి అధికారి చిత్తశుద్ధితో అమలు చేయాలి"

## అన్ని క్రెడిట్లు ఖాతాలో వేసుకుంటారు కదా విద్యార్థులపై లాఠీఛార్జ్ క్రెడిట్ కూడా మీదేనా

### ప్రధాని మోడీపై ప్రియాంక సెటైర్లు

,(ప్రజా సీమ);

నీట్ పేపర్ లీక్, చలో పార్లమెంట్ నేపథ్యంలో విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని మోదీపైవిమర్శలు గుప్పించారు. దేశ యువత ఏ విజయం సాధించినా తన ఖాతాలో వేసుకునే ప్రధాని.. విద్యార్థులపై దాడులకు కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులను తాను ఎంతో ప్రేమగా చూసుకుంటానని రు. ఇదేం ప్రజాస్వామ్యం? క్రీడల్లో పతకాలు సాధిస్తే.. తన వల్లే వచ్చిందని.. మోదీ ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకుంటారు. అంగారకుడిపైకి వెళ్లినా, రాకెట్లు ప్రయోగించినా వాటినీ తన ఖాతాలోనే వేసుకుంటారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 152 పేపర్ లీకేజీలు జరిగాయి. వాటికి బాధ్యులెవరు? ప్రస్తుతం విద్యార్థులపై జరుగుతున్న దాడులకు బాధ్యులెవరు? విజయాలను తన ఖాతాలో వేసుకుంటున్న మోదీ.. వీటికి కూడా బాధ్యత వహించాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

# ఫాస్ట్-ట్రాక్ కోర్టు...

## - ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ

,(ప్రజా సీమ);



నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

## విద్యార్థులతో చర్చలకు మేం సిద్ధం

## ఎప్పుడైనా..ఎక్కడైనా చర్చిద్దాం రండి

### సందేశం పంపిన కేంద్రమంత్రి జితేంద్రసింగ్

,(ప్రజా సీమ);

:నీట్ పేపర్ లీకేజీపై ఆందోళనలు ఉద్ధృతమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ముమ్మరం చేసింది. చర్చలకు రావాలని విద్యార్థులు, కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) నేతలను మరోసారి ఆహ్వానించింది. 'మీకు అనుకూలంగా ఉండే సమయంలో ఎప్పుడైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. ఆందోళనకారులకు కేంద్రం నాలుగు ప్రతిపాదనలు చేసింది. వాటిపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆందోళనకారుల తరఫున కొందరు వచ్చి ప్రభుత్వంతో చర్చించవచ్చు. మీరు ఎప్పుడైనా రావొచ్చు. ప్రభుత్వం తరఫున నేను, జేపీ నడ్డా చర్చలో పాల్గొంటాం అని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. జేపీ నడ్డా కార్యాలయంలోగానీ, ఆయన నివాసంలో గానీ చర్చిద్దామన్నారు. తొలుత చర్చ ప్రారంభిస్తే.. క్రమంగా సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన

(ప్రజా సీమ);

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలం గాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యా నించారు. దీనినుంచి బయటపడేలా కార్యా చరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాల యంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమ కొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ...మిగతా 2 లో...



## కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనం..

### చంద్రబాబుపై భూమన తీవ్ర విమర్శలు

### తిరుపతిలో 16 ఎకరాల భూమిని భూమన కబ్జా చేశారనే ఆరోపణలు

### భూమిని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

21 ఏళ్ళ క్రితమే ఆ భూమిని కొనుగోలు చేశానన్న భూమనగతంలో సీఎంగా ఉన్నప్పుడు ఇవి ఆక్రమణలుగా మీకు కనిపించలేదా అని ప్రశ్నప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే కక్షసాధింపులకు పాల్పడుతున్నారని మండిపాటుటీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి తిరుపతిలో భూకబ్జా చేసినట్టు ఆరోపణలు వచ్చిన దాదాపు 16 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూడా అధికారులు కూల్చివేశారు. ఈ నేపథ్యంలో భూమన స్పందిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.



## తిరుమలను రాజకీయం చేయొద్దు: వైసీపీపై భాను ప్రకాశ్ రెడ్డి ధ్వజం

### సనాతన ధర్మాన్ని రాజకీయ లబ్ధికి వాడుకోవద్దన్న భానుప్రకాశ్ రెడ్డి

### వైసీపీ హయాంలో ఎన్నో ఆలయాలపై దాడులు జరిగాయని మండిపాటు

ఏ అంశంపై అయినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్



పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను రాజకీయావసరాలకు వేదికగా మార్చవద్దని టీటీడీ బోర్డు సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని, ఆలయ వ్యవహారాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని వైసీపీ నేతలకు గట్టి హితవు పలికారు. ఢిల్లీ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమల ఘాట్ రోడ్డులో చోరీకి గురైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని పోలీసులు 24 గంటల్లోనే రికవరీ చేశారని, వెంటనే దాన్ని పునఃప్రతిష్ఠించామని తెలిపారు.

# కీలక ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అత్యాధునిక టెక్నాలజీలకు కేంద్రంగా మార్చే దిశగా మరో కీలక అడుగు పడింది. అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ)లో "క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్" ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరింది. గురువారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఏపీ క్వాంటం మిషన్, పీఎన్‌బీ ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. దేశంలో బ్యాంకింగ్ రంగం కోసం ప్రత్యేకంగా ఒక క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన మొట్టమొదటి బ్యాంకుగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నిలవడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో పీఎన్‌బీ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ చంద్ర, ఏపీ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ పాల్గొన్నారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఏర్పాటు కానున్న ఈ హబ్, బ్యాంకింగ్ రంగంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది. ముఖ్యంగా బ్యాంకింగ్ సేవల్లో సైబర్ భద్రతను గణనీయంగా పటిష్టం చేయడం, ఆర్థిక మోసాలను ముందుగానే పసిగట్టే వ్యవస్థలను అభివృద్ధి చేయడం, భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలను సురక్షితంగా తీర్చిదిద్దడం వంటి అంశాలపై ఈ కేంద్రం దృష్టి సారించనుంది. కేవలం బ్యాంకింగ్ రంగానికే పరిమితం కాకుండా, పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సమిష్టి ఆవిష్కరణలకు ఊతమివ్వనుంది. క్వాంటం కంప్యూటింగ్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన టెక్నాలజీలలో పరిశోధనలను ప్రోత్సహించడం, అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంపొందించడం కూడా ఈ హబ్ కార్యకలాపాల్లో భాగం కానుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా, క్వాంటం, డీప్ టెక్నాలజీలకు ప్రపంచ స్థాయి కేంద్రంగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఈ హబ్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం ఆ దిశగా వేస్తున్న మరో కీలకమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు. డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో, వినియోగదారులకు, సాధారణ ప్రజకు డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, బ్యాంకులపై ఉందని పీఎన్‌బీ ఉన్నతాధికారులకు సూచించారు. "డిజిటల్ అరెస్ట్" వంటి ఆధునిక సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే టెక్నాలజీ వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలన్నారు. క్వాంటం టెక్నాలజీ ద్వారా డిజిటల్ లావాదేవీలకు అత్యుత్తమ భద్రతను అందించాలని స్పష్టం చేశారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈఓ అశోక్ చంద్ర మాట్లాడుతూ, డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత పటిష్ఠంగా, సురక్షితంగా, సులభతరంగా మార్చేందుకే అమరావతిలో ఈ క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కేంద్రం ద్వారా బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్‌బీకి చెందిన ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# నీట్ వివాదం, విద్యార్థుల ఆందోళనలపై స్పందించిన సానియా మీర్జా

నీట్ విద్యార్థులకు మద్దతు ప్రకటించిన టెన్నిస్ స్టార్ సానియా మీర్జావిద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు అవసరమని స్పష్టంహింసకు తావులేదని, శాంతియుతంగా పరిష్కరించాలని సూచన నీట్-యూజీ 2026 పేపర్ లీకేజీపై ఆందోళన చేస్తున్న విద్యార్థులకు భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా తన మద్దతు ప్రకటించింది. విద్యార్థుల వాదనలను వినాలని, దేశ విద్యా వ్యవస్థలో తక్షణమే సంస్కరణలు చేపట్టాలని ఆమె స్పష్టం చేసింది. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె ఒక ప్రకటన విడుదల చేసింది. నీట్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షల కోసం ఏళ్ల తరబడి శ్రమించిన విద్యార్థులు, తాజా వివాదాల వల్ల అనిశ్చితిని ఎదుర్కోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. "విద్యార్థులే మన దేశ భవిష్యత్తు" అని పేర్కొంటూ, విద్యార్థుల పట్ల తన సానుభూతిని తెలిపింది. పరీక్షల నిర్వహణ ప్రక్రియపై విద్యార్థుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. "మన సమాజంలో హింసకు తావు లేదు. యువత భవిష్యత్తును కాపాడేందుకు మనమందరం కలిసి శాంతియుత మార్గంలో పరిష్కారం కనుగొనాలి" అని సానియా మీర్జా పిలుపునిచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పేపర్ లీక్‌ల వ్యవహారంలో జవాబుదారీతనం వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పనితీరులో సమూల మార్పులు తీసుకురావాలని నిరసనకారుల ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

# కంపెనీలు ఏపీని ఎంచుకోవడానికి కారణం ఇదే:

మొదటిపేజీ తరువాయి

పరిశ్రమల రాకకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే కారణం అని లోకేశ్ వెల్లడిరాష్ట్రానికి రూ.29.30 లక్షల కోట్ల పెట్టుబడులతో 1037 పరిశ్రమలుర్పాటును వేగవంతం చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశంఎంఎస్ఎంఇలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రుల బృందం నిర్ణయంఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో భారీగా పెట్టుబడులు రానున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రూ.29.30 లక్షల కోట్ల పెట్టుబడులతో 1037 పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటయ్యేందుకు ముందుకు వచ్చాయని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వీటి ద్వారా సుమారు 24.66 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటైన మంత్రుల బృందం (+శీవీ) తొలి సమావేశం ఉండవల్లిలో మంత్రి లోకేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రతి ప్రాజెక్టును నిరంతరం ట్రాక్ చేస్తూ, అవి త్వరితగతిన కార్యరూపం దాల్చేలా (గ్రౌండింగ్) చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "పారిశ్రామిక సంస్థలు ఏపీని ఎంచుకోవడానికి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రధాన కారణం. దీనిని ప్రతి అధికారి చిత్తశుద్ధితో అమలు చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలకు భూ కేటాయింపులు, అనుమతులు, ప్రోత్సాహకాల విషయంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతినెలా నిర్వహించే సమీక్షా సమావేశంలో కచ్చితమైన పురోగతి కనిపించాలని దిశానిర్దేశం చేశారు. నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి తరలివచ్చే అవకాశం ఉందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చే పరిశ్రమలకు పునరుత్పాదక ఇంధన అవసరాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ)పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇవి ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని మంత్రి అన్నారు. నిర్ణీత సమయంలో పరిశ్రమలను ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు అందించేందుకు పూర్తిస్థాయి ఆటోమేటిక్ వ్యవస్థను తీసుకురావాలని ఆదేశించారు. గత రెండేళ్లలో 1,20,897 ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు అందించినట్లు అధికారులు ఈ సమావేశంలో వివరించారు.
ఈ సమావేశంలో మంత్రులు పొంగూరి నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷-లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు

# ఎన్‌హెచ్-216 విస్తరణ పనుల్లో జాప్యం వద్దు

## 132 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ తరలింపులో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు: జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

,(ప్రజా సీమ);

నేషనల్ హైవే-216 విస్తరణలో భాగంగా 132 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ తరలింపు పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ఏపీ ట్రాన్స్‌కో అధికారులను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్-216 విస్తరణకు సంబంధించిన మొత్తం 8 ట్రాన్స్‌మిషన్ పోల్స్ తరలించాల్సి ఉందన్నారు. వాటిలో మామిడికుదురు మండలంలో 2, రాజోలు మండలంలో 6 పోల్స్ ఉన్నాయని తెలిపారు. టవర్లు, ట్రాన్స్‌మిషన్ కారిడార్ల కారణంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని విశాఖపట్నం ఆర్అండ్‌బీ జాతీయ రహదారుల విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్‌ను ఆదేశించారు. ఏపీ ట్రాన్స్‌కో అధికారులు జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ట్రాన్స్‌మిషన్ లైన్ మార్పిడి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి, జాతీయ రహదారి విస్తరణకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ట్రాఫిక్



ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అమలాపురం ఆర్డీవో ఎ. సరళావతి, ఆర్అండ్‌బీ జాతీయ రహదారుల విభాగం డీఈఈ టి. నిక్కీ, ఎన్‌హెచ్-216 ఏఈ ఎన్.వి. రమణ, ఏపీ ట్రాన్స్‌కో డీఈఈ జి.వి. సత్యనారాయణ, తహసీల్దార్లు మల్లేశ్వరరావు, రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనం..

మొధటిపేజీ తరువాయి

గతంలో సీఎంగా ఉన్నప్పుడు ఇవి ఆక్రమణలుగా మీకు కనిపించలేదా అని ప్రశ్న ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే కక్షసాధింపులకు పాల్పడుతున్నారని మండిపాటు టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి తిరుపతిలో భూకబ్జా చేసినట్టు ఆరోపణలు వచ్చిన దాదాపు 16 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూడా అధికారులు కూల్చివేశారు. ఈ నేపథ్యంలో భూమన స్పందిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాయలసీమలో ఫ్యాక్షన్ శత్రువులు ఒకరి ఆస్తులను ఒకరు ధ్వంసం చేసి రాక్షసానందం పొందినట్లే, సీఎం చంద్రబాబు కూడా తన కుటుంబ ఆస్తులపై దాడి చేయించి తృప్తి పడుతున్నారని భూమన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని, వారి కుటుంబ ఆస్తులను ధ్వంసం చేసే దిగజారుడు రాజకీయాలకు దిగారని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నాననే కక్షతో, పగ తీర్చుకోవడానికే ఈ చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించిన భూమన... ఈ విధ్వంసాలకు భయపడి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. "21 ఏళ్ల క్రితం నేను ఈ ఆస్తులు కొనుగోలు చేశాను. ఈ ఆస్తులు నాటి సీఎంలు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో గానీ, గతంలో మీరు సీఎం ఉన్నప్పుడు గానీ ఆక్రమణలుగా కనిపించలేదా? నా వాణిని గట్టిగా వినిపిస్తున్నందుకే ఈ కక్షసాధింపులు చేస్తున్నారు. నేను ఏనాడూ అవినీతికి, మోసాలకు పాల్పడలేదు. తిరుపతిలో రౌడీ రాజకీయాలకు తావివ్వకుండా జీవితాంతం విలువలతో కూడిన రాజకీయమే చేశాను. నేను ఆశయాల కోసం బతికేవాడిని తప్ప స్వార్థంతో బతికేవాడిని కాదు. నా కుటుంబ ఆస్తులను ఎంత ధ్వంసం చేసినా మీ తప్పులను ఎత్తిచూపుతూనే ఉంటా. మీ దాడులు నాకు మరింత ఉత్సాహాన్నిస్తాయి తప్ప నన్ను వెనక్కి తగ్గించలేవు. 1991లో ప్రారంభించిన హెరిటేజ్ సంస్థ కూడా నది పోరంబోకు స్థలంలోనే ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు" అని భూమన గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

# తిరుమలను రాజకీయం చేయొద్దు: వైసీపీపై భాను ప్రకాశ్ రెడ్డి ధ్వజం

## సనాతన ధర్మాన్ని రాజకీయ లబ్ధికి వాడుకోవద్దన్న భానుప్రకాశ్ రెడ్డి

## వైసీపీ హయాంలో ఎన్నో ఆలయాలపై దాడులు జరిగాయని మండిపాటు

ఏ అంశంపై అయినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్
పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను రాజకీయావసరాలకు వేదికగా మార్చవద్దని టీటీడీ బోర్డు సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని, ఆలయ వ్యవహారాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని వైసీపీ నేతలకు గట్టి హితవు పలికారు. ఢిల్లీ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమల ఘాట్ రోడ్డులో చోరీకి గురైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని పోలీసులు 24 గంటల్లోనే రికవరీ చేశారని, వెంటనే దాన్ని పునఃప్రతిష్ఠించామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయని భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. కానీ, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేవాలయాల పరిపాలన అత్యంత పారదర్శకంగా, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా సాగుతోందని వెల్లడించారు. తిరుమల టీటీడీ నిధుల మళ్లింపుపై ప్రశ్నిస్తూ, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడేముందు తగిన ఆధారాలతో మాట్లాడాలని సవాల్ విసిరారు.
ఆలయ పాలన లేదా మరే ఇతర అంశంపై అయినా తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమే ధ్యేయంగా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు హితవు పలికారు.

మొదటిపేజీ తరువాయి

# వీలైనంత త్వరగా పోర్టల్‌లో ఉద్యోగుల నమోదు పూర్తి

మొదటిపేజీ తరువాయి

:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (హెచ్ఆర్ఎంఎస్) అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, పోర్టల్‌లో ఉద్యోగుల నమోదు పక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. లెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో జిల్లా సహకార అభివృద్ధి, సమన్వయ కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఎండ్ ఆఫ్ డే పక్రియ పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. హెచ్ఆర్ఎంఎస్ అమలు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య కార్యక్రమమని.. దీన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగులందరి వివరాలను హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో ఆలస్యం లేకుండా నమోదు చేయించాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతికత, పరిపాలనా సహాయాన్ని సంఘాలకు అందించి, పెండింగ్ పక్రియను పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా పీఏసీఎస్‌లలో ఎండ్ ఆఫ్ డే పక్రియ పురోగతిని కూడా సమీక్షించి.. దీన్ని పూర్తిచేయకపోవడం వల్ల హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఇతర డిజిటల్ కార్యక్రమాల అమలుపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. అందువల్ల పెండింగ్‌లో ఉన్న అన్ని సంఘాల్లో ఈవోడీ పక్రియను అత్యవసర ప్రాధాన్యతతో వెంటనే పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి అధికారులు రోజువారీగా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా సహకార అధికారి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో, ఇతర క్షేత్రస్థాయి అధికారులు పీఏసీఎస్ సీఈవోలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. మావేశంలో జిల్లా సహకార అధికారి ఎన్.అజితకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా మత్స్య అధికారి సీహెచ్ సౌభాగ్య చక్రాణి, కేడీసీసీబీ, నాబార్డు తదితర విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రశ్నించిన విద్యార్థులపై లాఠీచార్జీ దుర్మార్గం

యడ్ల కుటుంబరావు

,(ప్రజా సీమ)::



దేశవ్యాప్తంగా వైద్య విద్య చదవాలన్న విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై నిరసన గళం వినిపించిన విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేయటం దుర్మార్గమని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు యడ్ల కుటుంబరావు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో అందుకోవడమే కాకుండా ప్రశ్నించడమే తప్పన్నట్టుగా, నిరసన తెలియజేయడం నేరమన్నట్టుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన పూర్తిగా తప్పు పట్టారు. నీట్ పరీక్ష కేంద్ర ప్రభుత్వం చేతిలో ఆట బొమ్మలా మారిపోయిందని, నీట్ పేపరు మార్కెట్ లో దొరికే ఒక న్యూస్ పేపరులా అమ్ముడుపోతుందని విమర్శించారు. ఇకపై రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కేంద్రం అధీనంలో కాకుండా రాష్ట్ర నీట్ పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డిల్లీ లో జరిగిన లాఠీ ఛార్జీ లో గాయాల పాలైన విద్యార్థిని, విద్యార్థుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుని న్యాయం చేయాలని ఆయన కోరారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలన్నారు.

# సంపాదకీయం

## యువత ఆక్రోశానికి.. సమాధానమేదీ?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అసవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చరిల్లు తోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు అన్నీ కలగలిపి వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోత్సహించాయనే చెప్పాలి. విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్న వారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారని చెప్పక తప్పదు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి మితిమీరి, రాజకీయ అవినీతి పెరిగి పోవడం, పాలకుల విలాసాలు, ప్రజలేమో అవస్థల పాలవుతున్న తీరు కారణంగా యువత నిరసనలకు ఉద్యమించిందని చెప్పక తప్పదు. దీనికి విదేశీ హస్తం ఉందనో లేదా మరే ఇతర కారణాలనో చూపి మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు కూడా మంచిది కాదు. సమస్యలను గుర్తించి పాలకులు తమ తీరును మార్చుకోవాలి. ఇది కేంద్ర రాష్ట్రాల పాలకులుకు ఓ హెచ్చరిక కావాలి. అలాగే ఈ యువ నిరసన ఒక ఆరంభం మాత్రమే. ఇది దావానలంలా విస్తరించినా ఆశ్చర్య పోనవసరం లేదు. పాలకులు బుద్ధి తెచ్చుకుని మారకపోతే యువత చరిత్ర సృష్టిస్తుందని చెప్పక తప్పదు.

# ప్రజా సంక్షేమమే ఇంటింటి తెలుగుదేశం లక్ష్యం





**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు.**

రాజంపేట,(ప్రజా సీమ):

ఇంటింటికీ తెలుగుదేశం నినాదంతో ప్రతి గడపకు సంతోషాన్ని అందజేస్తూ వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం పనితీరుపై ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకొని మరింత ముందుకు వారి కి సేవ చేసే విధంగా టిడిపి చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి ,అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ప్రతి ఇంటికి చేర్చే లక్ష్యంతో ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే 40 రోజుల ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.గురువారం నాడు రాజంపేట పట్టణం స్థానిక ఎన్ కేఎన్ కళ్యాణమండపం నందు నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ జూలై 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే 40 రోజుల ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో ఏ స్థాయిలో ఉన్న నాయకుడు, కార్యకర్త అయిన ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించాలని.చమర్తి సూచించారు రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించిన సేవలను ఇంటింటికి వివరించాలని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,ప్రభుత్వం నెరవేర్చిన విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కార్యకర్తలకు జగన్ మోహన్ రాజు సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలని ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ప్రజల సమస్యలను, సూచనలను నమోదు చేసి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ క్యాలెండరు నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి వాటి వివరాలను తప్పకుండా మై టిడిపి యాప్ నందు నమోదు చేయాలని జగన్ మోహన్ రాజు సూచించారు.-

**పార్టీ అనుమతి లేకుండా మీటింగ్లు పెడితే కఠిన చర్యలు తప్పవు -**

రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు రాజంపేట నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ అనుమతి లేకుండా ఎవరైనా కుల మరియు పార్టీ మీటింగ్లు పెట్టడం ఆ వీడియోలను,అట్టి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టులు చేయడం వంటివి చేస్తే వారిపై ఇక మీదట కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు హెచ్చరించారు.
గురువారం నాడు స్థానిక ఎన్ కే ఎన్ కళ్యాణమండపం నందు పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటే మొదట అడ్మిన్ పై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇటీవల కొంతమంది టీడీపీ నాయకులు పార్టీకి వ్యతిరేకంగా పార్టీ అనుమతులు లేకుండా కొన్ని సమావేశాలు నిర్వహించి వాటిని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం జరిగిందని, కొంతమంది రాజంపేట టిడిపి పార్టీలో వైసీపీ కోవర్టులు గా ఉంటూ పార్టీకి నష్టం కలిగిస్తున్నారని పార్టీ అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారని తమ దృష్టికి తీసుకువచ్చారని కానీ ఇది చిన్న సమస్య సమసి పోతుందిలే అని కొద్దిరోజులు వేచి చూసామన్నారు. చివరికి వ్యవహారం పార్టీ కార్యాలయానికి చేరిందని, వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చామని తెలియజేశారు.నేటి నుంచి పార్టీకి వ్యతిరేకంగా నియోజకవర్గ ఇన్చార్జి కు వ్యతిరేకంగా పార్టీ మీటింగులు పెట్టడం కానీ వాటిని సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం కూడా మానేయాలని హెచ్చరికలు జారీ చేశారు.
సమస్యలు ఏమైనా ఉంటే మొదటగా గ్రామ కమిటీ దృష్టికి తీసుకురావాలని, అక్కడ పరిష్కారం కాకుంటే మండల నాయకుల దృష్టికి తీసుకురావాలని అక్కడ కూడా పరిష్కారం కాకుంటే నియోజకవర్గ ఇన్చార్జి దృష్టికి అబ్జర్వర్ దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారు.అంతేగాని బహిరంగంగా రోడ్డుకి విమర్శలు చేసుకుంటే ఇకమీదట కఠిన చర్యలు తప్పవని పరిశీలకులు చిట్టిబాబు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు / మాజీ రాష్ట్ర డైరెక్టర్లు/ మార్కెట్ చైర్మన్ లు / సింగల్ విండో చైర్మన్లు / రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు/ పార్లమెంట్ పార్టీ కమిటీ సభ్యులు / మండల అధ్యక్షులు/ మండల ప్రధాన కార్యదర్శులు / మండల క్లస్టర్ ఇన్చార్జులు / యూనిట్ ఇన్చార్జిలు / గ్రామ అధ్యక్షులు/ బూత్ కన్వీనర్లు / వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చమర్తి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు









**తెదేపా అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే పార్టీలో చేరికలు.**

వీరబల్లి (ప్రజాసీమ)

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే వైకాపాను వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు వీరబల్లి మండలం, గుర్రప్ప గారి పల్లె,తొగట పల్లె నందు పర్యటిస్తూ వైకాపాకు చెందిన 25 కుటుంబాలను సాదరంగా జగన్ మోహన్ రాజు గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు రోళ్ళమడుగు ద్వారా త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు.పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతేకాకుండా జల్ జీవన్ మిషన్ కింద 27 కోట్లు వచ్చాయని వాటి పనులను కూడా త్వరలోనే చేపడతామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో సీఎంకు సాటి ఎవరూ లేరన్నారు.ఒకవైపు అభివృద్ధి సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని జన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత కాకినాడే లక్ష్యం

**ఆగస్టు 16 నుంచి కఠిన అమలు**

**అవగాహనతో పాటు జరిమానాల అమలుకు సిద్ధం -- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**

(ప్రజాసీమ)

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యూపీ) వినియోగాన్ని పూర్తిగా అరికట్టి, కాకినాడను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కాకినాడ నగరపాలక సంస్థ కార్యాచరణను వేగవంతం చేసింది. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించిన అనంతరం ఆగస్టు 16 నుంచి నిబంధనలను కఠినంఉంచాలంటే ప్రతి పౌరుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల డ్రైనేజీలు ం వల్ల ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపో తున్నామని తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గిస్తేనే పారిశుధ్య నిర్వహణలో గణనీయమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. కాకినాడ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ బ్రాండ్ అంబాసడర్ ఏపీజే విను మాట్లాడుతూ, మున్సిపాలిటీపై విమర్శలు చేయడం కంటే ముందుగా ప్రజలు తమ బాధ్యతను గుర్తించాలని అన్నారు. చెత్త సేకరణ వాహనాలు ఇంటి వద్దకు వచ్చినప్పటికీ సమయానికి చెత్త ఇ గ్లాసులు, అరిటాకులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు నర్‌ను కోరారు.ముగింపులో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ, ప్రజలు ముందుగా అవగాహన పెంపొందించుకుని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ముందుగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కఠిన అమలు చర్యలు చేపడతామని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ప్లాస్టిక్ రహిత నగర నిర్మాణంపై సామూహిక ప్రతిజ్ఞ చేసి, ఆగస్టు 16 నుంచి కాకినాడను లి"సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ర్స్పెక్టర్లు,స్వచ్ఛ సర్వేక్షణ బృంద సభ్యులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో నగర ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి కి బోనాలు

## పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామస్తులు మహిళలు

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ సమీపాన వెలిసిన ఎల్లమ్మ తల్లికి గురువారం గ్రామస్తులు బోనాల సమర్పించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అలంకారంతో అమ్మవారికి వేపాకులతో అలంకరించి ఎల్లమ్మ తల్లికి ప్రతి ఏటా బోనాల సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని భాకరాపేట నుండి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని భాకరాపేట గ్రామంలోని గ్రామ దేవత గంగమ్మ తల్లికి టెంకాయలు సమర్పించి అనంతరం అక్కడనుండి కాలినడకగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ తల్లి మందిరం కు చేరుకుని అక్కడ అమ్మవారికి బోనం వండి అమ్మవారికి బోనం సమర్పించి కాయ కర్పూరం అందజేసి అమ్మ అమ్మవారిని మహిళలు ముక్కోవడం జరిగింది అమ్మవారి కృప గ్రామ ప్రజలపై ఉండాలని సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారు కోరిన కోరికలు తీర్చే తల్లి అని గ్రామస్తులు తెలిపారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి అండ

## తల్లికి వందనం - కూటమిపాలనకు విద్యార్థుల తల్లిదండ్రులు బ్రహ్మరథం

## రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు

సిద్ధవటం ప్రజా సీమ

తల్లికి వందనం కూటమి పాలనకు విద్యార్థుల తల్లిదండ్రులు బ్రహ్మరథం పడుతున్నారని ఏపీ స్టేట్ నూర్ భాషా అండ్ దూదేకుల కోఆపరేటివ్ ఫైనల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు కుటుంబంలో ఎంతమంది చదువుతున్నప్పటికీ వారికి 15 వేల రూపాయలు వంతున అందించడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని డాక్టర్ వీరభద్రుడు అన్నారు. రెండో సంవత్సరము తల్లికి వందనం నిధులు విద్యాసంవత్సరం ప్రారంభంలో విడుదల కావడం విద్యార్థుల తల్లిదండ్రులలో ఎంతో ఆనందం కనిపిస్తున్నట్లు ఆయన అన్నారు రాష్ట్రంలో ఈ సంవత్సరము 67.47 లక్షల మంది విద్యార్థుల తల్లులు 42.7 0 లక్షల మంది బ్యాంకు ఖాతాలో 10. 120 .78 కోట్ల రూపాయలు జమ చేయడము జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు




# జల సంరక్షణతో భూగర్భ జలాలా పెంపే లక్ష్యం





## పుల్లంపేటలో గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో వీబీజీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన "జల సంచయ్ -- జన్ భగీరథ" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అభివృద్ధి పనులను కేంద్ర నోడల్ అధికారి అరుణ్ కుమార్, డ్వామా ఈసీ సక్కుదేవి గురువారం నాడు పరిశీలించారు. అనంతయ్యగారిపల్లి, దలవాయిపల్లి, అప్పయ్యరాజుపేట గ్రామాల్లో నిర్మించిన ఫీడర్ చానళ్లు, ఫారం పాండ్స్ .వ్యవసాయ కుంటలు తదితర నీటి సంరక్షణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన పనులు ప్రయోజన కరంగా ఉన్నాయని అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నీటి సంరక్షణ మానవ జీవనానికి అత్యంత కీలకమని, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల నిర్మాణం, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. పనుల నాణ్యత, స్థలాల కోఆర్డినేట్లు, అమలు విధానాన్ని పరిశీలించిన కేంద్ర బృందం అధికారులు సంతృప్తి వ్యక్తం చేసి, ఇలాంటి జల సంరక్షణ కార్యక్రమాలను మండల వ్యాప్తంగా మరింత విస్తరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనులు నిర్వహించిన అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసులు, ఈసీ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, శోభ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో అక్రమ మైనింగ్‌పై విచారణ జరపాలి

## రత్నగిరి--సత్యగిరిని 'నో మైనింగ్ జోన్'గా ప్రకటించాలి

కాకినాడ జిల్లా (ప్రజా సీమ)

అన్నవరం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి ఆలయ పరిసరాల్లోని రత్నగిరి, సత్యగిరి ప్రాంతాలను శాశ్వతంగా 'నో మైనింగ్ జోన్'గా ప్రకటించాలని విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.
సత్యగిరి దిగువ ప్రాంతంలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన అక్రమ మైనింగ్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పవిత్ర క్షేత్రంలో అక్రమ తవ్వకాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో పాటు పర్యావరణం, కొండల సహజ స్వరూపం, జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రత్నగిరి, సత్యగిరి ప్రాంతాలను 'నో మైనింగ్ జోన్'గా ప్రకటించి, పవిత్ర క్షేత్రాన్ని శాశ్వతంగా పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.





# ఎంపీపీ బాబుల్‌రెడ్డిని పరామర్శించిన

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి (బాబుల్‌రెడ్డి) ఇటీవల అనారోగ్యంతో స్టన్స్ వేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం నాడు అనంతసముద్రంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రెడ్డిపల్లి చెరువు గట్టు వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ కాన్వాయ్‌తో అనంతసముద్రం చేరుకున్న ఆయన, ఎంపీపీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పరిస్థితులపై నాయకులతో చర్చించిన పెద్దిరెడ్డి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కొరముట్ల శ్రీనివాసులు, స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ కళ్లెం భరత్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మండలం శ్రీను. పుల్లంపేట మండల బూత్ కమిటీ కన్వీనర్ నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రాంరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ ముద్దా రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దార్ల రామనాథం, మాజీ సర్పంచ్ ఆకేపాటి



శ్రీనివాసులురెడ్డి, సామా రాంబాబు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖరుల ఉపాధికి ముప్పు తెచ్చే జీజీ నెంబర్ 396





## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ ఆగ్రహం

## - పెన్ డౌన్ నిరసనకు సంఘీభావ

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లెలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న పెన్‌డౌన్ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ సంఘీభావం ప్రకటించారు. రాష్ట్ర ఆదాయ వనరులలో రిజిస్ట్రేషన్ శాఖ మొదటి వరుసలో నిలుస్తుందని, అలాంటి రిజిస్ట్రేషన్ శాఖను ప్రయివేటుపరం చేయాలనే దుర్మార్గపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్ చేశారు. మదనపల్లెలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమానికి గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మద్దతు ప్రకటించి, సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణలేని విధంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు నాయుడు చూపుతున్న ఆసక్తి ప్రజలను కోర్టుల చుట్టూ తిప్పడం, వైషమ్యాలు పెంచడమేనని విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలకు సంబందించిన సమాచారం ప్రైవేటు వ్యక్తులు చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఆందోళన వ్యక్తం చేశారు. స్టాంపు డ్యూటీ కట్టించుకునేది ప్రైవేటు వ్యక్తులయితే, ప్రభుత్వ అదాయాన్ని వారి చేతుల్లో పెట్టినట్లేనన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఉండదు, ఆస్తుల వివరాలు అక్రమార్కుల చేతులకు వెళ్లడం ఖాయమన్నారు. తక్షణం జీవో నెంబర్ 396ను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి దస్తావేజు లేఖర్ల, స్టాంపు వెండర్ల జీవనోపాధిని కాపాడాలని కోరారు. జీవో 396 రద్దయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు. కాగా గడిచిన నాలుగు రోజులుగా పెండౌన్ నిరసనతో దస్తావేజు లేఖర్లు విధులకు దూరంగా ఉండటం పట్ల జిల్లా రిజిస్టార్ ఉమా మహేశ్వరి మరియు మదనపల్లె సబ్ రిజిస్టార్ గురుస్వామి దస్తావేజు లేకర్లుతో సంప్రదింపులు జరిపి, పెన్ డౌన్ విరమించాలని కోరారు. అలాగే 396 జీవోపై అభ్యంతరాలను తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ఉపాధికి గండికొట్టే విధంగా వున్న నిర్ణయం పట్ల ప్రభుత్వం తమ వైఖరి విరమించుకొనే వరకు ఈ పెన్డౌన్ కార్యక్రమం కొనసాగుతుందని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కంగేరి నంద, అధ్యక్షులు గుణశేఖర్ ,సభ్యులు సాయి శేఖర్ రెడ్డిలు స్పష్టం చేశారు. దస్తావేజు లేఖర్ల ద్వారా ప్రభుత్వానికి ఏదైనా నష్టం జరుగుతోందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలు ప్రభుత్వ నిర్ణయంతో వీధిని పడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ డుమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ముబారక్ ఖాన్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, ఆర్.నాగరాజ, జీవన్, ఈశ్వరమ్మ, డాక్యుమెంట్ రైటర్ల సంక్షేమ సంఘం సంఘం అధ్యక్షులు రంగు గుణశేఖర్, ఉపాధ్యక్షుడు నాగమునీంద్ర, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కంగేరి నంద, రెడ్డెప్ప యాదవ్, లవానీ మొహమ్మద్ ఖాన్, మురళి, పి. రమేష్, నూర్ మొహమ్మద్, దేవి ,భువనేశ్వరిలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు పురపాలక సంఘానికి నూతన కమిషనర్‌గా దివిజ సంపతి బాధ్యతలు.

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )



గొల్లప్రోలు పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా శ్రీమతి దివిజ సంపతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పురపాలక కార్యాలయ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.
నూతన కమిషనర్‌కు మాజీ కమిషనర్ పి. శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యాలయ నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ సర్వేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.డి. ఆలీషా, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీమతి జే.ఎన్.సి.హెచ్. నీలిమ దీప్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్లు, పురపాలక కార్యాలయ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసీమ

# లయన్స్ క్లబ్ కలకడ నూతన అధ్యక్షుడిగా వై.వి. రమణ ప్రమాణ స్వీకారం..










**విద్య, వైద్యం, రోడ్డు భద్రతలో సేవే లక్ష్యం**

**ఈ సీ మెంబర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు.**

**కలకడ (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కలకడలో లయన్స్ క్లబ్ ఆఫ్ కలకడ ఆధ్వర్యంలో 2026--27 లయనిస్టిక్ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ వై.వి. రమణ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగా, కార్యదర్శిగా లయన్ పునీత్ చౌదరి, కోశాధికారిగా కుమార్ లాల్జీతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి లయన్ అశ్వత్ నారాయణ స్వామి ముఖ్య అతిథిగా, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా హాజరై నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమానికి లయన్ బారకం శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతవహించారు. తహసీల్దార్ ఎస్. మహేశ్వరి భాయ్ , ఎంఈఓ మునేంద్ర నాయక్, ఎస్ఐ రామాంజనేయులు, ఇతర అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డి సీ మెంబర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ విద్య, వైద్యం, రోడ్డు భద్రత, సామాజిక సేవ రంగాల్లో విశేష సేవలు అందిస్తోందన్నారు. కలకడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో లైబ్రరీలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కలకడ పోలీస్ స్టేషన్ పరిధిలో 22 సీసీ కెమెరాలను ఎస్ఐ రామాంజనేయులకు అందజేశామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ధీరజ్ కునిబెల్లి ఆధ్వర్యంలో 500 హెల్మెట్లను వాహనదారులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అలాగే కలకడ మండలంలో 10 కోట్లతో ఉచిత వైద్యశాల నిర్మించబోతున్నామని అలాగే విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఈ విద్యా సంవత్సరంలో కోన ప్రభుత్వ పాఠశాలకు పెయింటింగ్ పనుల కోసం రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, అలాగే కలకడ మండలంలోని 11 పాఠశాలలకు చెందిన 33 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.66 వేల ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో కలకడ మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల నుంచి టాప్-5 విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. నూతన అధ్యక్షుడు వై.వి. రమణ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తూ విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రతతో పాటు ప్రజా సంక్షేమానికి సంబంధించిన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సమాజ సేవే లయన్స్ క్లబ్ ధ్యేయమని, ప్రజల సహకారంతో మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలకడ లయన్స్ క్లబ్ ప్రతినిధులు హరినాథ్ నాయుడు, పీవీ నాయుడు, కే శ్రీనివాసులు రెడ్డి, కలకడ మండల పరిధిలోని అన్ని పాఠశాలల హెడ్మాస్టర్స్, కోన గ్రామ ప్రజలు, కలకడ మండల లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో నేడు 'వన్ మంత్-వన్ విలేజ్--ఫోర్ విజిట్స్'

**కాకినాడ జిల్లా(ప్రజా సీమ )**



పిఠాపురం,ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్' కార్యక్రమం ఈ నెల 24న పిఠాపురం పాడా కార్యాలయంలో జరగనుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొని అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు శుక్రవారం ఉదయం 9.30 గంటలకే పిఠాపురం పాడా కార్యాలయానికి తప్పనిసరిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శీర్షికను ఇంకా పదునుగా లేదా జిల్లా పేజీ శైలిలో మార్చి కూడా సిద్ధం చేయగలను.

# పోటీపరీక్షలపై శ్రీజ్ఞానాంభికలో కెరీర్ అవగాహన కార్యక్రమం

**- హాజరైన కర్నూలు రీజియన్ ఆర్.ఈ.ఓ శ్రీనివాసులు**


**మదనపల్లె (ప్రజా సీమ)**

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ ఆదేశాల మేరకు,అలాగే నైపుణ్యాభివృద్ధి,ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ సూచనలతో గురువారం మదనపల్లెలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కోసం పోటీ పరీక్షలు మరియు కెరీర్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎస్.ఎస్.సి,ఆర్.ఆర్.బి,బ్యాంకింగ్ ,గ్రూప్-1,గ్రూప్-2, ఏపీపీఎస్సీ,యుపీఎస్సీ,తదితర పోటీ పరీక్షలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు,పరీక్షల విధానం,ప్రణాళికాబద్ధమైన సన్నద్ధత,సమయ నిర్వహణ,కెరీర్ అభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు రీజియన్ ప్రాంతీయ ఉపాధి అధికారి (ఆర్.ఈ.ఓ) శ్రీనివాసులు,శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ నాయుడు,కళాశాల ప్రిన్సిపాల్,రమాదేవి,అన్నమయ్య జిల్లా ఉపాధి అధికారి (డీఈఎస్ఓ) హెచ్ దొనప్ప,ఏపీఎస్ఎస్డీసీ అన్నమయ్య జిల్లా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి (డిఎస్డీఓ) ఎన్.శ్యామ్ మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు వివిధ పోటీ పరీక్షలకు లక్ష్యంగా పెట్టుకుని నిరంతర కృషి చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం మరియు ఏపీఎస్ఎస్డీసీ ద్వారా అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి,ఉపాధి మరియు కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కళాశాల యాజమాన్యానికి,అధ్యాపకులకు మరియు పాల్గొన్న విద్యార్థులకు ఏపీఎస్ఎస్డీసీ అన్నమయ్య జిల్లా బృందం కృతజ్ఞతలు తెలియజేసింది.






# ఆధునిక సాంకేతిక రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు





**- మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం**

**- హాజరైన హెచ్‌పీఈ ప్రొడక్ట్ మేనేజర్ జె.రెడ్డి తరుణ్**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం వారు మిట్స్ అల్యూమిని వెల్ఫేర్ అసోసియేషన్ సెల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాల్లో కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఐఓటీ,క్లౌడ్ కంప్యూటింగ్,నెట్‌వర్కింగ్ మరియు ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన హెచ్‌పీఈ సంస్థలో ప్రొడక్ట్ మేనేజర్ - సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఇంజనీరింగులో పనిచేస్తున్న యూనివర్సిటీ పూర్వవిద్యార్థి జె.రెడ్డి తరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి తరుణ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ),క్లౌడ్ కంప్యూటింగ్,నెట్‌వర్కింగ్ మరియు ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. భవిష్యత్ ఉద్యోగ ప్రపంచంలో ఈ రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. స్మార్ట్ హోమ్స్,స్మార్ట్ సిటీస్,హెల్త్‌కేర్, వ్యవసాయం,పరిశ్రమల
ఆటోమేషన్ వంటి అనేక రంగాల్లో ఐ.ఓ.టి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా సంస్థలు తమ సేవలను మరింత వేగంగా,సురక్షితంగా అందిస్తున్నాయని పేర్కొన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్,మైక్రోసాఫ్ట్ అజురే,గూగుల్ క్లౌడ్ వంటి క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లలో నైపుణ్యం సాధించిన వారికి దేశీయ,అంతర్జాతీయ సంస్థల్లో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. నెట్‌వర్కింగ్,సైబర్ సెక్యూరిటీ,నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు పరిశ్రమలో నిరంతర డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ అనేది కేవలం సాంకేతిక పరిజ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడం,మార్కెట్ ధోరణులను విశ్లేషించడం,వినూత్న ఆలోచనలతో ఉత్పత్తులను రూపొందించడం వంటి అనేక నైపుణ్యాల సమ్మేళనమని వివరించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు ,పరిశోధన ప్రాజెక్టులు, హ్యాకథాన్‌లు మరియు ప్రాక్టికల్ శిక్షణల్లో పాల్గొనడం ద్వారా ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను సులభంగా అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. భవిష్యత్ డిజిటల్ ప్రపంచంలో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలంటే నూతన సాంకేతికతలను నిరంతరం నేర్చుకుంటూ,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సంజయ్ కుమార్ గౌరే,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగశ్వేత,కో-ఆర్డినేటర్ జి.చరణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్క రోజు మాత్రమే గడువు.. వెంటనే ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించండి

**- కలకడ మండల ఓటర్లకు తహశీల్దార్ మహేశ్వరి బాయ్ విజ్ఞప్తి**

**కలకడ ప్రజసీమ :**

అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ పరిధిలోని కలకడ మండల ఓటర్లకు సహాయ ఓటరు నమోదు అధికారి, తహశీల్దార్ మహేశ్వరి బాయ్ కీలక విజ్ఞప్తి చేశారు. భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ -2026 (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ గడువును జూలై 24, 2026 వరకు పొడిగించినట్లు తెలిపారు. గడువు ముగియడానికి ఇక ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉన్నందున, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ సంబంధిత బూత్ లెవెల్ అధికారి ( బి ఎల్ వో )కి అందజేయాలని సూచించారు. సంబంధిత బీఎల్ఓ వివరాలు ఎన్యూమరేషన్ ఫారం పైభాగంలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా ఫారాలు సమర్పించకపోతే భవిష్యత్తులో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని హెచ్చరించారు. అందువల్ల కలకడ మండలంలోని ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే తమ ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సహాయ ఓటరు నమోదు అధికారి, 163--పీలేరు నియోజకవర్గం మరియు కలకడ మండల తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు



# పోషణ్ భీ -పఢాయీ భీపై తల్లులకు అవగాహన

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**



గొల్లప్రోలు, నగర పంచాయతీ పరిధిలోని ఎస్సీ ఏరియా అంగన్‌వాడీ కేంద్రం--169లో గురువారం 'పోషణ్ భీ--పఢాయి భీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి మోకా శ్రీకళ ఆధ్వర్యంలో తల్లులు, కుటుంబ సభ్యులకు బాల్య వివాహాల నిర్మూలన, మహిళల హక్కులు, మహిళలకు సంబంధించిన చట్టాలు, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, దైనందిన జీవితంలో యోగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోషణ్ భీ--పఢాయి భీ కార్యక్రమం ద్వారా 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు ఆటల ద్వారా అభ్యాసం, శారీరక, మానసిక, భాషా, సామాజిక నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యంతో బాలల సమగ్ర అభివృద్ధే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎం. శ్రీకళ, సూపర్వైజర్ కె. మానసదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త కమిషనర్‌కు జనసేన నాయకుల మర్యాదపూర్వక భేటీ

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి దివిజ సంపతిని జనసేన పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జనసేన గొల్లప్రోలు టౌన్ ఇంచార్జ్ మావిడాల సూరిబాబు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కమిషనర్ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నెమల రమేష్, మొగలి రాజా, పేకేటి సుబ్రహ్మణ్యం, పిలక బాబురావు, పేకేటి నాగేంద్ర ప్రసాద్, కర్రెడ్ల సత్తిబాబు, బలిరెడ్డి నానిబాబు, అరపి శ్రీను, రెడ్డి వీరస్వామి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.





ఆంధ్రప్రభ జిల్లా పేజీ వార్త శైలిలో


# ముద్రగడ్డకు మంద కృష్ణ మాదిగ ఘన నివాళి

## కిర్లంపూడిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ అధినేత

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

కిర్లంపూడి,సామాజిక ఉద్యమాల పెద్దన్న, మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత దివంగత ముద్రగడ్డ పద్మనాభం గారికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం కిర్లంపూడిలోని ఆయన నివాసంలో ఘన నివాళులు అర్పించారు. అనంతరం ముద్రగడ్డ సతీమణి, కుమారుడిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంద కృష్ణ మాదిగ, ముద్రగడ్డ పద్మనాభం ఉద్యమ జీవితంలో నమ్మిన విలువలను చివరి వరకు ఆచరించిన అరుదైన నాయకుడని కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య విగ్రహాలను తన నివాసంలో ఏర్పాటు చేసుకుని వాటి సమక్షంలోనే ప్రజలను కలిసేవారని గుర్తుచేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన ఉద్యమకారుడిగా ఆయన జీవితం తరతరాలకు ఆదర్శమని అన్నారు.ఉద్యమాల్లో ముద్రగడ్డను చూసి తాము ఎంతో నేర్చుకున్నామని, ఆయన తన కుటుంబానికి రాజకీయ వారసత్వం కంటే గొప్ప విలువలు, చరిత్రను అందించారని పేర్కొన్నారు.అనంతరం ముద్రగడ్డ పార్థివదేహం భూస్థాపితం చేసిన ప్రాంతాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీఎచ్‌పీఎస్ గౌరవ అధ్యక్షుడు మేడపాటి బాపిరెడ్డి, దివ్యాంగుల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ముద్రగడ్డ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# టిడిపి నేత మందా శీను పై చర్యలు తీసుకోవాలి

## ఇన్చార్జి చమర్తి కి ఫిర్యాదు చేసిన ఏపీయూడబ్ల్యూజే

రాజంపేట (ప్రజా సీమ):

ప్రజాస్వామ్య వ్యవస్థలో మూలస్తంభమైనటువంటి పత్రిక వ్యవస్థను హేళన చేస్తూ పాత్రికేయులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు పై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే రాజంపేట శాఖ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు సునీల్ ను వారి అనుచరుల ద్వారా వాట్సాప్ కాల్ నందు నానా దుర్భాషలాడి చంపుతామని బెదిరించడమే కాక ఇష్టానుసారంగా వ్యవహరించడంతో సంబంధిత ఘటనపై బుధవారం కడప జిల్లా అడిషనల్ ఎస్పీకి రాజంపేట పాత్రికేయులు ఫిర్యాదు చేశామన్నారు. దీనిని జీర్ణించుకోలేక మంద శ్రీనివాసులతోపాటు మరికొందరు ఎమ్మార్పీఎస్ నాయకులను వెంట వేసుకొని టిడిపి రాష్ట్ర నాయకుడిని చెప్పుకుంటూ పత్రికల యాజమాన్యాలకు వెళ్లి తొలగించాలని ఒత్తిడి తేవడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీని అడ్డుపెట్టుకుని అతను చేస్తున్న ఆగడాలను ప్రశ్నించినందుకు పాత్రికేయులపై దౌర్జన్యానికి ఒడిగట్టడం సమంజసం కాదన్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డుకుని రాజ్యాంగ ఖననానికి పాల్పడే ఇలాంటి వ్యక్తులను తెలుగుదేశం పార్టీ అంటి పెట్టుకుంటే పార్టీ ప్రతిష్టకే భంగపాటు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటియుడబ్ల్యూజే నాయకులు భాస్కర్, ఓబులేసు, కార్తీక్, నాగేంద్ర ప్రసాద్, శ్రీహరి, శివ, సుధాకర్, రాయులు, నరసింహ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్యను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి

- ఆగష్ట్ 6 నుంచి జరిగే సీపీఐ పాదయాత్రలను జయప్రదం చేయండి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లాలో నెలకొన్న తీవ్రకరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని,రైతాంగాన్ని అన్నివిధాలుగా ఆదుకునేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మదనపల్లి స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ వర్షాభావం,సాగునీటి కొరత,పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు,పంటల వైఫల్యం కారణంగా జిల్లాలో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారన్నారు.ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా రైతులకు ప్రత్యక్ష ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వడ్డీలేని బ్యాంకు రుణాలు అందించాలని,పాత రుణాల వసూళ్లను తాత్కాలికంగా నిలిపివేసి కొత్తపంట రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు.కరువు ప్రభావంతో పశువులకు మేత,తాగునీటి కొరత తీవ్రంగా ఉందని పేర్కొంటూ జిల్లావ్యాప్తంగా పశుపోషణ కేంద్రాలు (క్యాటిల్ క్యాంపులు) ఏర్పాటు చేసి పశుసంపదను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.అన్నమయ్య జిల్లా ఉద్యానవన పంటలకు అనుకూలమైన ప్రాంతమని,టమోటా,మామిడి,కూరగాయలు,పండ్లు సాగుచేసే రైతులను ఆదుకునేందుకు ప్రత్యేకంగా హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దీని ద్వారా రైతులకు మార్కెటింగ్,నిలువ,ప్రాసెసింగ్,ధరల స్థిరీకరణలో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.జిల్లా అభివృద్ధికి ప్రాణాధారమైన హంద్రీ-నీవా కాలువ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి,అన్ని



చెరువులను నీటితో నింపాలని కోరారు.సాగునీరు అందితేనే రైతాంగం,గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని,దశాబ్దాలుగా సాగుతున్న ఈ ప్రాజెక్టు ఆలస్యం జిల్లాకు తీవ్రనష్టం కలిగిస్తోందని విమర్శించారు.అన్నమయ్య జిల్లా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 15 వరకు నిర్వహించే పాదయాత్రలు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమంగా నిలుస్తాయని తెలిపారు.రైతులు, వ్యవసాయ కార్మికులు,యువత,మహిళలు,ప్రజాసంఘాలు,ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున పాల్గొని ఈ పాదయాత్రలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ప్రజల సమస్యలను విస్మరించే ప్రభుత్వ వైఖరి కొనసాగితే సీపీఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని ఎ.రామానాయుడు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్,జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్, [illegible] రెడ్డి,సాంబశివ,ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషా,రఘునాథ్,తంబయ్యశెట్టి,అష్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా పత్రాల లీకేజీలపై కేంద్రం బాధ్యత వహించాలి





- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ)

దేశవ్యాప్తంగా నీట్ ప్రవేశ పరీక్షతో సహా వివిధ జాతీయ,రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.మదనపల్లెలో ఏపీసీసీ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే.బాషా మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న పరీక్షా పత్రాల లీకేజీలు దేశ విద్యావ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనల వల్ల పేద,మధ్య తరగతి,మైనారిటీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు.పరీక్షా పత్రాల లీకేజీలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి,ప్రధాన మంత్రి నైతిక బాధ్యతతో స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.ఏపీసీసీ మైనార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబ్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత,భద్రతను నిర్ధారించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు.ఈ సమావేశంలో ఏపీసీసీ మైనార్టీ వైస్ చైర్మన్ మౌలానా అబ్దుల్లా మజీద్,డీసీసీ జనరల్ సెక్రటరీ సమీరుద్దీన్,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొండపల్లి ఆనంద్,మదనపల్లె మైనారిటీ నాయకులు సాహెబ్ పీర్,యువ నాయకులు వసీమ్ అక్రంలు పాల్గొన్నారు.

# సమ్మె విరమించిన డాక్యుమెంట్ రైటర్లు

- స్పష్టం చేసిన రాష్ట్రస్థాయి నాయకులు
- నేటి నుండి విధుల్లోకి దస్తావేజు లేఖరులు

మదనపల్లె (ప్రజా సీమ) :

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రతిరోజు జరిగే విధులకు సంబంధించి ప్రైవేటీకరణ చేయాలని,జీవో నెంబర్ 396 రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో దస్తావేజు లేఖరులు సమ్మెకు దిగారు.గత ఐదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 294 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సంబంధించి ప్రతిరోజు జరిగే కార్యక్రమాలకు వచ్చే ప్రజలు,వినియోగదారులకు సంబంధించి ఇళ్ల స్థలాలు,నివాస గృహాలు,భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి అవసరమయ్యే డాక్యుమెంట్లను తయారు చేసే స్టాంపు వెండర్లు,దస్తావేజు లేఖరులతో పనిలేకుండా,ప్రైవేటీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ఇందులో భాగంగా 396 జీవోను అమలులోకి తీసుకొచ్చింది.దీనివల్ల ప్రజల ఆస్తికి భద్రత ఉండదని,తాము ఎన్నో ఏళ్లుగా ఆధారపడి జీవిస్తున్న వృత్తిని కొనసాగించడం కష్టమని,దీనిని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు,స్టాంపు వెండర్స్ తమ విధులను పక్కనపెట్టి,నిరసన దీక్షకు దిగారు.దీంతో ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రోజువారి జరిగే రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి.దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిరోజు కోట్లలో రావాల్సిన ఆదాయం నిలిచిపోయింది.వీరి నిరసన దీక్షకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు చర్చలకు పిలుపునిచ్చారు.గురువారం దస్తావేజు లేఖరుల రాష్ట్ర సంఘం నాయకులు రాష్ట్ర రెవెన్యూ,స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,స్టాంపు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజి,ముఖ్య నాయకులతో చర్చలు జరిపారు.రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతోపాటు తమకున్న పలు అనుమానాలపై ఆ శాఖ కమిషనర్,ఐజితో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రతినిధులు



ప్రకటించారు.అధికారుల భేటీలో తమ సమస్యలకు స్పష్టమైన సమాధానం లభించాయని నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో యథావిధిగా సేవలు కొనసాగిస్తామని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు వెల్లడించారు.దీంతో ఐదు రోజులుగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నిలిచిపోయిన సేవలను మళ్లీ పునఃప్రారంభం కావడంతో ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగింది.శుక్రవారం నుండి యధావిధిగా కార్యక్రమాలు జరుగుతాయని రాష్ట్ర స్థాయి దస్తావేజు లేకురుల సంఘం నాయకులు తెలియజేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దాం

- చైతన్య జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి పిలుపు
- ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్,బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు

మదనపల్లె (ప్రజా సీమ) :



చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం భారత స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ మరియు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.కవితా రాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర్ తిలక్ చేసిన త్యాగాలు,దేశభక్తి,నాయకత్వ లక్షణాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరించారు.చంద్రశేఖర్ ఆజాద్ భారత స్వాతంత్ర్య సమరంలో ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని,బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి యువతలో దేశభక్తి జ్వాలను రగిలించిన మహనీయుడని తెలిపారు.ఆజాద్‌గా జీవిస్తాను,ఆజాద్‌గానే మరణిస్తాననే ఆయన సంకల్పం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అలాగే లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్వరాజ్యం నా జన్మహక్కు,దానిని నేను సాధించుకుంటాననే నినాదంతో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపునిచ్చారని,విద్య,సామాజిక చైతన్యం,జాతీయ భావాల పెంపొందింపులో విశేష కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి,ఉపన్యాసాలు అందించి స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన రెడ్డి,ప్రసన్న,నేత్ర,భారతి,భార్గవి మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# సర్ ప్రక్రియలో లాజికల్ డిస్క్రిపెన్సీలను పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ కు ఎస్.నిసార్ అహమద్ ఆధ్వర్యంలో వైకాపా వినతి

మదనపల్లె (ప్రజా సీమ) :

164 మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో వేలాది మంది ఓటర్ల వివరాల్లో లాజికల్ డిస్క్రిపెన్సీలు కనిపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అండ్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)కు మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ నిసార్ అహమద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిసార్ అహమద్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ధృవీకరణ సమయంలో అనేక మంది ఓటర్ల వివరాల్లో సంబంధాల విషయంలో సాఫ్ట్‌వేర్ ద్వారా అసాధారణ హెచ్చరికలు కనిపిస్తున్నాయని,ఒకే వ్యక్తిని పలువురు తమ తండ్రిగా చూపించడం,తాత,మనవళ్ల మధ్య వయస్సు వ్యత్యాసం 40 సంవత్సరాల కంటే తక్కువగా నమోదవడం వంటి అసంబద్ధ సంబంధాలు నమోదవుతున్నాయని,ఇవి వ్యక్తిగత తప్పిదాలు కాకుండా,డేటా మైగ్రేషన్ లేదా సాఫ్ట్‌వేర్ మ్యాపింగ్ లోపాల వల్ల ఏర్పడి ఉండే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న రీ-వెరిఫికేషన్ వివరాల ప్రకారం,164--మదనపల్లె నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఈ లాజికల్ డిస్క్రిపెన్సీలు నమోదయ్యాయి. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో 100 మందికిపైగా ఓటర్ల వివరాలు అనామలీలతో గుర్తించబడ్డాయని,మదనపల్లె పట్టణ పరిధిలోని 111 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 41,833 అనామలీ రికార్డులు నమోదయ్యాయని,ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 130 నుంచి 763 వరకు అనామలీ కేసులు ఉండటం సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోందని అర్హులైన ఓటర్లు నష్టపోకూడదని అధికారులు తగుచర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల వల్ల నిజమైన ఓటర్లలో తీవ్ర ఆందోళన నెలకొందని కేవలం సాఫ్ట్‌వేర్‌లో కనిపిస్తున్న అనామలీల ఆధారంగా తమ పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించ బడతాయేమో, పెండింగ్‌లో ఉంచబడతాయేమో అనే భయంతో ప్రజలు ఉన్నారని,భారత ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950కు ఈసీఐ స్పేస్ ఇచ్చి తమ ఎపిక్ కార్డు నంబర్ ను నమోదుచేసి ఎస్.ఎం.ఎస్ పంపితే ఎన్యుమరేషన్ వివరాలు తెలుస్తాయన్నారు. అలా కాకపోతే తక్షణమే సంబంధిత బిఎల్ఓలను లేక బిఎల్ఏలను సంప్రదించాలని కోరారు. తమ వినతికి సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ అనుమానాస్పద జాబితాలో పేరు ఉన్న వారు ఆందోళన చెందవద్దని,ఇప్పటికే 40000 మంది పేర్లు సరిచేయడం జరిగిందని,అర్హులైన వారి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో పొందుపరచడం జరుగుతుందని చెప్పారని నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,నాయకులు యూనస్,ఎన్.నవాజ్,అబ్దుల్లా,యాసిన్,సాధిక్,అన్సర్,షేక్ జబి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఘనస్వాగతం పలికిన కొరముట్ల శ్రీనివాసులు,తల్లెం భరత్ కుమార్ రెడ్డి

రైల్వే కోడూరు, ప్రజా సీమ

మాజీ మంత్రి, వైఎస్సార్‌సిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి మాజీ ఎమ్మెల్యే, రైల్వే కోడూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు, డిఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గురువారం ఘనస్వాగతం పలికారుతిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండల ఎంపీపీ, వైఎస్సార్‌సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు ముద్ద బాబుల్ రెడ్డి ని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి రైల్వే కోడూరు పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయనకు గజమాలతో బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ మందల నాగేంద్ర, మందల శివయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, యనమల రత్తయ్య, గునిశెట్టి రమేష్, ఆంజనేయులు ,బొంపల్లి నాగరాజా, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొప్పల శంకరయ్య, డివి రమణ, దామర్ల సిద్ధయ్య, సుబ్బరాయుడు శంకరయ్య చంద్రశేఖర్ ముని వెంకటరమణ పాల్గొని స్వాగతం పలికారు.






# కడప జిల్లాలో ఇద్దరిపై పీడీ చట్ట

కడప, క్రైమ్ జూలై 23 (మనసులో మాట) :

ప్రజాశాంతి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారనే ఆరోపణలపై ఇద్దరు నిందితులపై జిల్లా యంత్రాంగం పీడీ (ప్రివెంటివ్ డిటెన్షన్) చట్టాన్ని ప్రయోగించింది. చెన్నూరు మండలానికి చెందిన షేక్ జహీరుద్దీన్ అలియాస్ అబ్బాస్, తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన తొండ శాంతి అలియాస్ కాసమ్మలపై ఆంధ్రప్రదేశ్ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం--1986 ప్రకారం నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం చెన్నూరు మండలానికి చెందిన షేక్ జహీరుద్దీన్ ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం, చట్టవిరుద్ధ సమావేశాల్లో పాల్గొనడం, సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ప్రభుత్వ అధికారులను బెదిరించడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఇతనిపై కడప జిల్లాలో మొత్తం 10 కేసులు నమోదైనట్లు తెలిపారు. పలుమార్లు కేసులు నమోదైనప్పటికీ తన ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రజా శాంతి భద్రతలకు ముప్పుగా భావించి పీడీ చట్టం కింద చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన తొండ శాంతి అలియాస్ కాసమ్మ తరచూ దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కి బెయిల్‌పై విడుదలైన అనంతరం కూడా అదే తరహా నేరాలను కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈమెపై కడప జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో కలిపి 38 కేసులు నమోదైనట్లు తెలిపారు. సమాజానికి హానికరంగా మారిన ఈమెపై కూడా పీడీ చట్టం అమలు చేసినట్లు వివరించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పర్యవేక్షణలో సంబంధిత అధికారులు ఇద్దరు నిందితులపై పీడీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి ప్రతిపాదనలు పంపారు. వాటిని పరిశీలించిన కలెక్టర్ జూలై 22న నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సంబంధిత ఉత్తర్వులను అమలు కోసం కేంద్ర కారాగార అధికారులకు అందజేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అవసరమైతే పీడీ చట్టంతో పాటు జిల్లా బహిష్కరణ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. పీడీ చట్టం అమలుకు కృషి చేసిన సంబంధిత పోలీసు అధికారులను ఆయన అభినందించారు.





## ఎన్‌సీసీ ఎంపికల్లో టి.బి.ఆర్. సైనిక్ స్కూల్ విద్యార్థుల సత్తా

35 మంది విద్యార్థులు అర్హత సాధింపు

(ప్రజా సీమ)

ఏలూరు, జూలై 23: స్థానిక టి.బి.ఆర్. సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎన్‌సీసీ (చీజజ) తొలి సంవత్సరం ప్రవేశాల ఎంపికల్లో విశేష ప్రతిభ కనబరిచారు. గురువారం నిర్వహించిన శారీరక దారఢ్య, రాత పరీక్షల్లో పాఠశాలకు చెందిన మొత్తం 35 మంది విద్యార్థులు అర్హత సాధించి ఎన్‌సీసీలో ప్రవేశానికి ఎంపికయ్యారు. 19 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ (ఏలూరు)కు చెందిన పి.ఐ. స్టాఫ్ అధికారులు ఈ ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు. కఠినమైన పరీక్షల్లో టి.బి.ఆర్. సైనిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఎంపికైన వారిలో 20 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఎన్‌సీసీలో చేరడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు వరుస విజయాలు సాధిస్తూ విద్యా, సహపాఠ్య రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని యాజమాన్యం వెల్లడించింది.



# కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శం





- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం
- అట్టహాసంగా పార్టీ సంస్థాగత పదవులు వారి ప్రమాణ స్వీకారం

మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో మదనపల్లె నియోజకవర్గంలో పదవులు పొందిన నాయకులచే మదనపల్లె పట్టణం జీనత్ ఫంక్షన్ హాల్ నందు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతితీగా పార్టీ పరిశీలకులు నెట్టెం వెంకటేష్ హాజరయ్యారు. తెలుగు తమ్ముళ్ల పసుపు కండువాలతో జీనత్ కళ్యాణ మండపం పసుపుమయంగా మారింది. నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు,మహిళలతో కళ్యాణ మండపం సందడి వాతావరణంలో నెలకొంది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధిపథంలో పయనించడంతోపాటు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం 10 వేల 350 కోట్ల రూపాయలు రాష్ట్ర వ్యాప్తంగా తల్లుల ఖాతాల్లో జమచేశారని తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలో పెద్దఎత్తున రోడ్లు డ్రైనేజీల నిర్మాణం పూర్తిచేశామని,వర్షాభావ పరిస్థితులతో నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యలను పరిష్కరించేందుకు కొత్తగా బోర్లు వేయడం జరుగుతోందని పేర్కొన్నారు. తాగునీటి సమస్య లేకుండా గ్రామాలలో తెలుగుదేశం శ్రేణులు ముందుండి పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రజలకు నీరు అందించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. అనంతరం పదవులు పొందిన వారిచే ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ,పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ్, ఆర్.జె.వెంకటేష్, రామిశెట్టి ఆంజనేయులు,తలారి రాధ,నిమ్మనపల్లి అధ్యక్షుడు రాజన్న,మదనపల్లె అధ్యక్షులు శ్రీనివాసులు,రామసముద్రం అధ్యక్షులు విజయ్ గౌడ్,గుర్రప్ప నాయుడు,గంగారపు రామ్మూర్తి నాయుడు,ఎస్.ఎం రఫీ, బొమ్మిశెట్టి పురుషోత్తం,నందకుమార్,నవీన్ చౌదరి,ఆర్ఎస్ షంషీర్,రఘుపతి నాయుడు,జాఫరున్ని షా,యర్రబల్లి వెంకట రమణారెడ్డి,కురవంక పద్మ,జయరామ్ యాదవ్ ,నీలకంఠ,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),రాటకొండ భారతి,పులి మహాలక్ష్మి,బైగారి భారతి నాయుడు,బోనాసి జాన్ బాబు,ఇక్బాల్,శ్రీపతి,రెడ్డప్ప రెడ్డి, పెద్ది రెడ్డి, విజయమ్మ, పార్టీ కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## అమరావతి ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్--2026

-విశాఖ దివ్యాంగ క్రికెటర్ల ఎంపికలు

(ప్రజా సీమ) :

డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( డీసీసీఏపీ), డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర (డిఏసిఏ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న "అమరావతి ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్--2026" టోర్నమెంట్‌కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా శారీరక దివ్యాంగుల క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 26న జరగనున్నాయి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ సిరిపురపు శ్రీహరి ఉమ్మడి విశాఖ జిల్లా కెప్టెన్ వాసుపల్లి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు మధురవాడలోని విసిడిఏ-బి గ్రౌండ్ నెట్స్ వద్ద ఎంపికలు నిర్వహించనున్నారు. ఎంపికల్లో పాల్గొనే శారీరక దివ్యాంగులైన క్రికెట్ క్రీడాకారులు తప్పనిసరిగా హాజరుకావాలని వారు కోరారు. క్రీడాకారులు తమ వ్యక్తిగత క్రికెట్ కిట్, వైట్ టీ షర్ట్, ట్రాక్ వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే ఆధార్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికేట్ జిరాక్స్, యుడిఐడి కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను ఎంపిక కమిటీకి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8801234687 లేదా 9059525933 నంబర్ల చరవాణుల్లో నిర్వాహకులను సంప్రదించవచ్చునని తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ఇంటింటి తెలుగుదేశం లక్ష్యం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు.

(ప్రజా సీమ)

ఇంటింటికీ తెలుగుదేశం నినాదంతో ప్రతి గడపకు సంతోషాన్ని అందజేస్తూ వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం పనితీరుపై ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకొని మరింత ముందుకు వారి కి సేవ చేసే విధంగా టిడిపి చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి ,అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ప్రతి ఇంటికి చేర్చే లక్ష్యంతో ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే 40 రోజుల ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. గురువారం నాడు రాజంపేట పట్టణం స్థానిక ఎన్ కేఎన్ కళ్యాణమండపం నందు నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ జూలై 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే 40 రోజుల ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో ఏ స్థాయిలో ఉన్న నాయకుడు, కార్యకర్త అయిన ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించాలని. చమర్తి సూచించారు రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించిన సేవలను ఇంటింటికి వివరించాలని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,ప్రభుత్వం నెరవేర్చిన విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కార్యకర్తలకు జగన్ మోహన్ రాజు సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలని ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ప్రజల సమస్యలను, సూచనలను నమోదు చేసి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ క్యాలెండరు నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి వాటి వివరాలను తప్పకుండా మై టిడిపి యాప్ నందు నమోదు చేయాలని జగన్ మోహన్ రాజు సూచించారు.

ప్రజాసీమ

# రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.

రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

--------

# రాజకీయ ఎంట్రీ ఆధారంగా రూపొందిన జననాయగన్

తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది.విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూ'ేమమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.




# టాక్సిస్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం

కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు.




ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

----

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వానిల్పిన అటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.నా కొడుకు నా సినిమాలు చూసి గర్వపడాలి. అతను అసౌకర్యంగా ఫీలయ్యే పాత్రలు నేను చేయాలనుకోవడం లేదు. అందుకే ఇప్పుడు ప్రతి కథను చాలా ఆలోచించి ఎంపిక చేసుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల 'టాక్సిక్' సినిమాలో యశ్‌తో కలిసి నటించిన కియారా అద్వానీ రొమాంటిక్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో కాజల్ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma